పలుజాతుల మధ్య జీవనయాత్ర సాగించిన

# సంచారి

## అయాస్ హిర్సీ అలీ



తెలుగుసేత

వెనిగళ్ళ కోమల

# సూచిక


పీఠిక

**మొదటి భాగం**

సమస్యాత్మక కుటుంబం

1. మానాన్న
2. నా మారుటి చెల్లెలు
3. మా అమ్మ
4. మా అన్న మహద్
5. మా అన్న కొడుకు
6. నా కజిన్స్
7. అమ్మమ్మకు ఉత్తరం రాశాను

**రెండవ భాగం**

8. నాది మళ్ళీ సంచార జీవితమే
9. అమెరికా
10. అమెరికాలో ఇస్లాం

**మూడవ భాగం**

సెక్స్, డబ్బు, హింస

11. స్కూలు, లైంగిక విద్య
12. డబ్బు, బాధ్యత
13. ముస్లిం మైండ్స్ మూసుకుపోయి
హింసను అవలంబిస్తున్నారు

**నాలుగవ భాగం**

నివారణ చర్యలు

14. ముస్లిం మైండ్స్‌ను తెరిపించి
వారిని వికాసవంతులను చేసే పథకం

15. ప్రతిష్ఠ మరణాలు,
ఫెమినిస్టులు

16. దేవుడికోసం వెతుకుతుంటే
అల్లా తటస్థపడ్డాడు

ముగింపు

దిమియే (పల్లె), దిమిగాలో (పట్టణం)

మలిమాట

నాకులేని కూతురికి లేఖ

రచయిత్రి గురించి

ది ఎ హెచ్ ఎ ఫౌండేషన్

రచయిత్రి గురించి ప్రముఖుల అభిప్రాయాలు

# మొదటి భాగం

# 1

## మా నాన్న

**మా** నాన్న రాయల్ లండన్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా చూడటానికి వెళ్ళాను. ఆయన పరిస్థితి ఆశాజనకంగా లేదు.

నేనాయన చేయి పట్టుకొని, 'నాన్నా, నాన్నా' అంటూ పిలిస్తే కళ్ళు విప్పాడు. ప్రేమ నిండిన కళ్ళతో, చిన్నగా నవ్వాడు. నాతో ఏదో చెప్పాలని ఎంత ప్రయత్నించినా మాట పెగల లేదు.

వంటినిండా రకరకాల గొట్టాలమర్చి డాక్టర్లు, నర్సులు సేవలందిస్తున్నారు. మంచానికి అంటుకుపోయి ఉన్నాడు. 'నాన్నా నీకేమీ ఫరవాలేదు' అంటూ ధైర్యం చెప్పాను. నాన్నతో ఫోటో తీసుకుంటానంటే వీలుకాదన్నారు.

1992 నైరోబీలో నాన్నను వదిలి వెళ్ళేటప్పుడు ఆయనెంతో దృఢంగా ఉన్నాడు. నాన్న అంటే దేవుడితో సమానంగా ఉండేది నాకు. మధ్య మధ్య మమ్మల్ని వదిలి ఎందుకెళ్ళేవాడో చిన్నప్పుడు నాకు అర్థం అయ్యేది కాదు.

నాన్న కుదిర్చిన పెళ్ళి వద్దని ఆయన్ని చిన్నబుచ్చాను. ఇస్లాంను వదిలేసానంటే ఎంతో బాధకు గురయ్యాడు. నేను వాన్‌గోతో 'సబ్‌మిషన్' అనే ఫిల్మ్ తీసిన తరువాత ఆయన నాతో మాట్లాడటం మానేశాడు.

నాన్న యింక కొద్ది కాలానికి చనిపోతాడనగా నా మారుటి చెల్లెలు సహ్రా మా కజిన్ మగూల్ ద్వారా నాకు కబురందించింది. నాన్నతో ఫోనులో మాట్లాడాను. ఆయనంటే నాకెంతో ప్రేమ అన్నాను. ఆయన నవ్వి

తల్లిదండ్రులంటే పిల్లలకు ప్రేమ ఉంటుందన్నాడు.

నాన్నని చూడాలని ఎంతగానో కోరుకున్నా నా పరిస్థితులు (నాకు రక్షణ కావలసి రావటం, నేనంటే ముస్లింలకు వ్యతిరేకత) అనుకూలించవని భయపడ్డాను. 'భయమెందుకు, అల్లా నిన్ను అన్ని విధాల కాపాడతాడు. ఒక సమావేశం ఏర్పాటు చేసి నీవు తిరిగి ఇస్లాంలోకి వచ్చానని ప్రకటించు' అన్నాడు నాన్న. కొరాన్‌లో కొన్ని సురాలు చదివి వినిపించాడు. అరబ్బీ నుండి సోమాలీ లోకి అనువదించి మరీ విడమరిచాడు. ముస్లింలు కానివారు కూడా ఇస్లాం వైపుకు మొగ్గుతున్నారన్నాడు.

నేను పాశ్చాత్య స్త్రీలాగా బట్టలు ధరిస్తున్నాను. వారి మాదిరి జీవితం గడుపుతున్నాను. ఇస్లాంను త్యజించి 'ఇన్‌ఫిడెల్' అని పుస్తకం రచించాను. నాన్న నన్ను క్షమించినట్లే అనిపించింది. తన సంతానం సంతోషంగా ఉండాలని, పరలోక జీవితంపట్ల దృష్టి కలిగి ఉండాలని ఆయన కోరిక.

ఆయన నాకోసం ప్రార్థన చేస్తుంటే, ఆయన్ని బాధించటం యిష్టం లేక 'ఆమీన్' అని కూడా అన్నాను. బ్రెజిల్‌కి ఒక సమావేశ నిమిత్తం వెళ్ళే తొందరలో నాన్నతో సంభాషణ ముగించాను.

సహ్రాని 8 ఏళ్ళ పిల్లగా చూశాను. అమ్‌హారిక్ భాష ఒక్కటే వచ్చు తనకప్పుడు. ఇప్పుడు ఆమె వివాహిత, ఒక బిడ్డ తల్లి కూడా. తన తల్లితో కలిసే ఉంటున్నది.

సహ్రా నాకు సలహా యిచ్చింది. నాన్నను విజిటర్స్ టైమ్‌లో కాకుండా విడి టైమ్‌లో హాస్పిటల్‌కు వెళ్ళి చూడమన్నది. అప్పుడు నాన్నకోసం సోమాలీలు రారు. నాన్నపట్ల తమ గౌరవ ప్రపత్తులు చాటటానికి గుంపులు గుంపులుగా సోమాలీలు విజిటర్స్ టైములో వస్తారు. వాళ్ళు నన్ను చూస్తే ఆగ్రహావేశాలకు గురికావచ్చు. ఇంటి నుండి పారిపోయి తెగకు మచ్చ తెచ్చానని నన్ను చంపబోవచ్చు. నాన్న దగ్గరకు నేను వస్తే ఆయనకు స్వర్గధామం మూసుకు పోవచ్చని వాళ్ళు భావించవచ్చు. అలా సహ్రా నాతో ప్రేమగా మాట్లాడింది.

## రెండవ భాగం

# 8

# నాది మళ్ళీ సంచార జీవితమే

**నా**కు పాతజ్ఞాపకాలకన్నా ఇటీవల నేను వదిలి వచ్చిన హాలండ్ జ్ఞాపకాలే ఎక్కువ వస్తున్నాయి. నేనిప్పటిదాకా నివసించిన ప్రదేశాలన్నిటిలోకి హాలండ్ భద్రమైనది. నాకక్కడ ఎక్కువ సంతోషం కలిగింది. నేనప్పుడే (2001) లేడెన్ యూనివర్సిటీ నుండి మాస్టర్స్ డిగ్రీ సంపాదించుకున్నాను. ఉద్యోగం చేసి కూడబెట్టిన డబ్బుతో నివాసం ఏర్పరుచుకున్నాను. అక్కడ ప్రముఖ రాజకీయ పార్టీ ఆఫీసు (థింక్ ట్యాంక్)లో ఉద్యోగం సంపాదించుకున్నాను. మంచి స్నేహితులేర్పడ్డారు. వారితో కష్టసుఖాలు పంచుకోగలిగాను. బహుమతులిచ్చి పుచ్చుకున్నాం.

ఏదో సాధించాననే ధీమా ఏర్పడింది. నా తెగ నుండి, అల్లా చట్టాల నుండి బయటపడే సాహసం చేశాను. అల్లా కోపానికి సిగ్గు పడ్డాను. అమ్మా నాన్నలను బాధపెట్టాను. చెల్లెల్ని పోగొట్టుకోటం మిక్కిలి బాధించింది. నా కుటుంబం నేను జీవితంలో పైకి రాలేనని తలచినా, నేననుకున్నవి సాధించాననే తృప్తి నాకున్నది.

తల పైకెత్తుకుని బతకగల స్థితికి చేరాను. అభివృద్ధి పథంలో నడుస్తున్నాను. ఇంకా మంచి ముస్లింగానే నన్ను నేను పరిగణించుకుంటున్నాను. ప్రార్థనలు చేయటం లేదు, ఆల్కహాలు సేవిస్తున్నాను, పెండ్లి కాకుండానే స్నేహితునితో లైంగిక సంపర్కం పెట్టుకున్నాను. అల్లా విధించే అసలు నియమాలు పాటిస్తున్నాను. భవిష్యత్తులో తిరిగి అల్లా మార్గానికి మరలుతానేమో!

నాన్న నాతో సమాధాన పడ్డారు. నాకు విడాకులు యిప్పించటంలో గట్టి కృషి చేశాడు. నన్ను క్షమించటమేగాక, నేనెన్నుకున్న మార్గాన్ని అంగీకరించాడనే అనిపించింది. అమ్మకు డబ్బు పంపుతున్నాను. మహద్‌తో, నాకజిన్స్‌తో ఫోనులో మాట్లాడుతున్నాను. నే చేసిన పనిని సమర్థించకున్నా కాలం గడిచిన కొద్దీ అందరూ అంగీకరించారనే అనిపించింది. వృత్తి రీత్యా హాలండ్‌లో గౌరవం సంపాదించాను. నా పద్ధతులు మార్చుకోను. నా కుటుంబంవారు నన్ను తమలో ఒకదాన్నిగా కాలగమనంలో ఒప్పుకుంటారు.

అప్పటికి నేనింకా రాజకీయం వైపు దృష్టిసారించలేదు. ఇస్లాంను గురించి పబ్లిక్‌గా స్టేట్‌మెంట్స్ యివ్వలేదు. డచ్ పార్లమెంటుకు అర్హురాలననుకోలేదు. లక్షలాది మంది స్త్రీల కోసం పోరాడాలని కంకణం కట్టుకోలేదు. చంపుతామనే బెదిరింపులు లేవు. రక్షణ అవసరం ఉంటుందని అనుకోలేదు.

నేనూ, నా స్నేహితురాలు ఎలెన్ యింకా యితర అమ్మాయిలు కొంతమందితో కలిసి సైకిళ్ళు తొక్కుతూ బీచ్‌లో మైళ్ళకొద్దీ వెళ్ళేవాళ్ళం ఈత దుస్తుల్లో చల్లటి అలలను తాకుతూ, ఇసుక మీద నడుస్తూ, ఫ్రెంచ్ ఫ్రైస్ తింటూ చాలా ఆనందంగా గడిపాం. అంత స్వేచ్ఛను మునుపెన్నడూ ఎరుగను. వివాదాలూ, కష్టాలు లేని జీవితం, మంచి స్నేహితుల పొందు, మంచి జీవన సహచరుడూ, చక్కని సంసారం, నాలాగా జిజ్ఞాసాపరురాలైన కూతురు కావాలని ఊహించుకునేదాన్ని.

కానీ అనుకోకుండా నా జీవితం హాలండ్‌లో 2006లో ముగిసింది. అంతా ఒక ఫార్స్‌లాగా, డ్రామాలాగా జరిగింది. డచ్ పార్లమెంటు మెంబర్ని, కొంత పేరు గడించాను. డచ్ ఇమిగ్రేషన్, ఇంటి గ్రేషన్ మినిస్టర్ రీటా వెర్డాంక్ నా డచ్ పౌరసత్వాన్ని రద్దు చేసింది. కాని కొద్ది వారాలలో తిరిగి పౌరసత్వం పొందాను. పార్లమెంటులో ఆ విషయం చర్చకు వచ్చింది. ప్రభుత్వం పడిపోయింది. ఎన్నికలు రానే వచ్చాయి.

నేను హాలండ్ వచ్చినప్పుడు శరణార్థిగా ఉండటానికి పర్మిషన్ అడిగాను.

ఇష్టంలేని పెళ్ళినుండి తప్పించుకొచ్చాననంటే పర్మిషన్ యివ్వరూ, సోమాలీ గవర్నమెంటు గురించి నా అభిప్రాయాలు వెల్లడిస్తే బాధిస్తున్నారు. పారిపోయి వచ్చినట్లు చెప్పమని నాకు సలహా యిచ్చారు. అది వాస్తవం కాకపోయినా, అలా చెప్పటంవల్ల నన్ను శరణార్థిగా ఉండనిచ్చారు. కొన్నేళ్ళతరువాత నన్ను లిబరల్ వివిడి పార్టీలో చేరమన్నారు. ఆ పార్టీ వ్యక్తిగత స్వేచ్ఛ, లిమిటెడ్ గవర్నమెంటు, ఫ్రీ మార్కెట్, జాతియోగ క్షేమం అనే సూత్రాల మీద ఆధారపడి ఉన్నది. నన్ను పార్లమెంటుకు పోటీ చేయమని, నేను లోగడ ఏ విషయాలనన్నా దాచితే వెల్లడించమన్నారు. శరణు కోరినప్పుడు నా పేరు మార్చి చెప్పాననీ, పుట్టిన తేదీ కూడా మార్చాననీ వివరంగా చెప్పాను.

పార్టీ న్యాయవాదులు, అధికారులు చర్చించి నేనాడిన అబద్ధం అంత చెప్పకోదగింది కాదని కొట్టి పారేశారు. నేను డచ్‌వారితో మమేకమవటమే ముఖ్యం అన్నారు. నేను డచ్ భాష నేర్చుకున్నాను. వారి విలువల ప్రకారం నడుచుకుంటున్నాను, చదువుకొని ఉద్యోగం చేసుకుంటున్నాను. నన్ను మిగతా వలస వచ్చినవారికి ఆదర్శంగా చూపారు. వలస వచ్చినవారు డచ్ సమాజంతో కలిసిపోకుండా అడ్డుపడే సామాజిక, సంస్కృతి సంబంధమైన విషయాలు క్షుణ్ణంగా తెలిసిన వ్యక్తిగా నన్ను చూపారు.

నేనూ, రీటా లిబరల్ పార్టీలో కలిసి పనిచేశాం. ఇద్దరం దాదాపు ఒకేసారి పార్లమెంటుకు వచ్చాం. తను పౌర సేవా డైరెక్టరుగా పనిచేసింది. అది ఇంటీరియర్ ఎఫైర్స్ డిపార్ట్‌మెంటులో భాగమే. నేను ఇస్లాం గురించి వ్యాసాలు రాశాను. డచ్ రాజకీయాలలో గొడవలు నడుస్తున్న సమయమది. పిమ్ ఫార్చ్యూయిన్ అప్పుడప్పుడే రాజకీయాల్లోకి వస్తున్న యువకుడు, మంచి వక్త. అంతలోనే మతి లేని వాడెవడో అతన్ని చంపాడు. నన్ను, రీటాను చేర్చటం ఫార్చ్యూయిన్‌ను బలపరచిన వారి ఓట్లను ఆకట్టుకోవాలనే ప్రయత్నంతోనే.

ఇస్లాం నుండి వచ్చి హాలండ్‌లో స్వేచ్ఛ పొందిన వ్యక్తిని నేను. ముస్లిం స్త్రీలను మతాచారాలు, మగవారిపెత్తనం వెనక్కులాగుతున్నవని బాహాటంగా విమర్శించగలను. అది తెల్లవాళ్ళు చేస్తే వివక్ష కిందకొస్తుంది. రీటా పిమ్

## మూడవ భాగం

# సెక్స్, డబ్బు, హింస

## 11

## స్కూలు, లైంగిక విద్య

**నా**కు ఐదేళ్ళ వయసున్నప్పుడు అమ్మమ్మ నన్ను పొద్దున్నే నిద్ర లేపేది అరిచిగాని, పుల్లతో కొట్టిగాని. 'అయాన్ నీ యీ వయసులో నా కూతుళ్ళు మేకల పాలు పిండేవారు. వాటిని పొలానికి తోలుకెళ్ళి మేపేవారు, నీవు కనీసం నిద్రన్నాలేవవు' అంటూ కేకలు పెట్టేది. నేను లేచి, పొయ్యి ముట్టించి పెద్దవాళ్ళకు టీ తయారు చేయాలి.

బొగ్గుల పొయ్యి ఎత్తుగా ఉండేది. పీట ఎక్కి రాత్రి వంటతాలూకు బూడిద ఎత్తాలి. చిన్నా, చితకా బొగ్గులు యింకా కాలుతుండేవి. చిమ్టా పట్టుకుని వాటిని జాగ్రత్తగా తీసి ఆరిపోక ముందే పొయ్యి రాజెయ్యాలి. గొట్టంతో ఊది మంట చేయాలి. కష్టమైన పనే. ఒకోసారి మరిగే నీళ్ళలో లిప్టన్ టీ ఆకులు వేస్తే పొంగి బొగ్గులారిపోయేవి. నా చేతగాని తనానికి అమ్మమ్మ తిట్ల పురాణం విప్పేది.

అమ్మమ్మ ఆపనులన్నీ చేయవచ్చు. కాని యింటికి పెద్దపిల్లని అందరికీ ఉదయాన్నే టిఫను తయారు చేయాలి అని నాచేత చేయించేది. మేకపాలు పిండబోతే మేక నా నుదురు మీద తన్నింది. కింద పడిపోయాను. ఆ భయానికి పాలు పిండనంటే ఆమె కొట్టేది, తిట్టేది. మంచి భార్యగా ఉండాలంటే యింటిపనులన్నీ నేర్చుకుని ఉండాలనేది. అయాన్ పనికిరానిపిల్ల, దీన్ని ఎవరు పెళ్ళాడతారు అంటూ వాపోయేది.

నేనేకాదు, మొగదిషులో ఆడపిల్లలంతా చిన్నగా ఉన్నప్పుడే ఆ పనులన్నీ నేర్చుకోవాలి. సౌదీలో మా పొరుగున ఉన్న ఆడపిల్లలు వాళ్ళిళ్ళలో వంట మనిషి ఉన్నా వంట చేయటం నేర్చుకోవలసిందే. ఇథియోపియాలో సోమాలీ పిల్లలంతా

వండుతూ, వడ్డిస్తూ, శుభ్రం చేస్తూ ఉండేవారు. కీన్యాలో బొగ్గుల పొయ్యి వేరే రకంగా ఉండి వంట చేయటం సులభంగా ఉండేది. అప్పటికి కొంచెం పెరిగాను, పనులు చేయటం నేర్చుకున్నాను.

ఉబా అనాథ. ఆమె పిన్ని తనను సోమాలియా నుండి నైరోబీకి తీసుకువచ్చింది. ఉబాతో యింటెడు చాకిరీ చేయించేది. ఉబా రోజంతా వంట చేయటం, గుట్టలు గుట్టలు బట్టలు ఉతకటం, సరుకులు కొని మోసుకు రావటం - ఒకటేమిటి సర్వం చేస్తున్నా వాళ్ళ పిన్ని ఆమె మీద అరుస్తూ ఉండేది. ఆమె వరుసగా పిల్లల్ని కనటం తప్ప మరేదీ చేసేది కాదు. ఉబాకి ఒక్కటే డ్రస్సు ఉండేది. అది కూడా చిరిగిందే. ఉబాతో పోలిస్తే నాకే కష్టాలూ లేనట్లే. నేను చక్కగా బడికి పోయి చదువుకుంటున్నాను. ఉబాకు అలాంటి అవకాశం లేదు.

పాశ్చాత్యులు చదివే అన్నిటికీ సమాధానం అంటుంటే నాకా రోజులు గుర్తొస్తుంటాయి. ఆ రోజుల్లో ఆడవాళ్ళు ఒక దగ్గర చేరి స్కూళ్ళు నాలాంటి వాళ్ళను చెడగొడుతున్నాయి, ఎదురు తిరిగేలా చేస్తున్నాయి అంటూ కబుర్లు చెప్పుకుంటుండేవారు. ఉబాలాంటి అమ్మాయిలు నోరు మెదపకుండా బండ చాకిరీ చేస్తున్నారు. ఉబా దుఃఖాన్ని దిగమింగటం చూశాను. ఏడిస్తే ఎదురు తిరిగినట్లే, యింకా దెబ్బలు పడతాయి. సోమాలీ మగవాళ్ళు కూడా బడికి పోతున్న అమ్మాయిలు మాటకు మాట జవాబిస్తున్నారనీ, ఆచారాలు, మతం అంటే లెక్క చేయటం లేదని చెప్పుకుంటుండేవారు.

రజస్వల అవ్వగానే బడి మాన్పించి యింటి పనంతా చేయించేవారు, లేకపోతే పెళ్ళి చేసేవారు. నిజమే, చదువు మాకు గళమెత్తటం నేర్పింది. బాహ్యప్రపంచాన్ని గురించి తెలుసుకునేలా చేసింది. నేనూ, హవేయా ఇంగ్లీషులోకానీ, స్వాహిలిలోగానీ మాట్లాడుకునేవాళ్ళం. అమ్మకూ, అమ్మమ్మకూ అవి విదేశీ భాషలే. అలా మా తల్లిదండ్రులకంటే మేము మెరుగైన స్థితిలో ఉన్నాం.

మేము కీన్యా స్కూల్లో లైంగిక పరిజ్ఞానం (సెక్స్ ఎడ్యుకేషన్) పొందాం. తర్వాత నేను హాలండ్‌లో తెలుసుకున్నన్ని విషయాలు కీన్యాలో తెలుసుకోక పోయినా, మా అమ్మ ఉలిక్కిపడుతుండేది మాకా విషయాలు తెలుస్తున్నాయని.

మాకు బయాలజీలో ఒక ఛాప్టర్ సెక్స్ ఎడ్యుకేషన్ మీద ఉంటే మా టీచరు మిస్ కరీమ్ దాన్ని దాటవేసింది. కాని నేనూ, నా స్నేహితులు కలిసి పుస్తకాలు తిరగేసి అమీబా, ప్రోటోజోవా, ఏకకణ విభజన వంటివే గాక లేదా మానవ సృష్టి గురించి, ఫ్యాలోపియన్ ట్యూబులు, స్త్రీ పురుష మర్మాంగాల గురిచి బొమ్మలతో సహా తెలుసుకున్నాం. అది శాస్త్రీయ పరిజ్ఞానం. అయినా యింకా చాలా విషయాలు మాకు అగమ్య గోచరంగానే ఉండేవి. ఆ జ్ఞానం వలన మమ్మల్ని మగవారికి దూరంగా ఎందుకుండమంటున్నారో అర్థమయింది. మా అమ్మ ఆ విషయాలు ప్రస్తావించనిచ్చేది కాదు. నేను రజస్వల అయినప్పుడు నన్ను కొట్టింది. నాకు చాలా విషయాలు తెలుసుననీ, నేనేమై పోతానో అనే భయం ఆమెది.

అందుకని ముస్లిం ఆడవారంతా ఆడపిల్లల్ని యింటి పట్టునే ఉంచాలనీ, సున్తీ చేయించాలనీ, ముసుగు ధరించాలనీ, మగవారు మా మీద కన్నేసుంచాలనీ, అవసరమైతే శిక్షించాలనీ నిర్ణయించుకునేవారు. కొట్టటం యిష్టంలేని పెళ్ళిళ్ళు చేయటం శిక్షల్లో భాగమే. కుటుంబ ప్రతిష్ఠపేరుతో చంపుతారని కూడా ఆరోజుల్లో విన్నాం.

పూర్వకాలంలో ఎడారిలో ఆదివాసీలు తమ తెగలనంటిపెట్టుకుని ఉండేవారు. ఒకరికొకరు సహాయం చేసుకుంటూ, రక్షించుకుంటూ కాలం గడిపేవారు. తెగతో ఉంటే గౌరవం, బయటపడితే విలువ ఉండదని అమ్మమ్మ మనవలందరికీ నేర్పుతూ ఉండేది.

తెగలన్నీ మగవాడి అధీనంలో నడిచేవి. వాళ్ళు యుద్ధ వీరులుగా ఉండాలి. ఆడవాళ్ళు విధేయులుగా, దాసోహం అంటూ మగపిల్లల్ని కనే యంత్రాలుగా ఉండేవారు. స్త్రీలు తమ పవిత్రతను కాపాడుకోవాలి, లైంగికంగా

## నాలుగవ భాగం

# నివారణ చర్యలు

# 14

# ముస్లిం మైండ్స్‌ను తెరిపించి, వారిని వికాసవంతులను చేసే పథకం

**ము**స్లిం మైండ్స్ తెరిపించవలసిన అవసరం ఎంతో ఉన్నది. కొరాన్ను విమర్శించరాదనే వారి దృక్పథం మారాలి. అలా కాకుంటే అది ప్రపంచ శాంతికి గొడ్డలిపెట్టవుతుంది. ప్రస్తుతం 1.57 బిలియన్ వ్యక్తులు ముస్లింలమంటున్నారు. 1.57 బిలియన్ మనస్తత్వాలుండవచ్చు. కాని జిహాద్ సంస్కృతి పంజాలో వారంతా బంధింపబడి ఉన్నారు. పాశ్చాత్యదేశాలతో సహా అల్-ఖయిదా వంటి ఇస్లామిక్ వాద సంస్థలు అన్ని చోట్లా పాతుకు పోతున్నాయి. వారి ఇస్లాం అపాయకర స్థితిలో ఉన్నది గనుక కలిసి నడుం బిగించాలని జనాన్ని కూడగడుతున్నారు. ముస్లింలందరూ పోరాటానికి కలిసి రావాలనేది దేవుని ఆజ్ఞ అని మతవాదులు బోధిస్తున్నారు. అసలే మూసుకుపోయిన మైండ్స్, తేలిగ్గా నమ్ముతున్నాయి. ఓపెన్ మైండు ఉన్న వ్యక్తి అల్ - ఖయిదా ఏజెంట్లకు సమాధానమీయగలడు. వారు చెప్పేవన్నీ కొరాన్‌లో ఉన్నమాట వాస్తవమే. కానీ తాను వాటితో ఏకీభవించటం లేదని చెప్పగలడు. ప్రవర్తనను అనుసరించ మంటున్నారు. కానీ అతను చెప్పినవి చాలావరకు సమకాలీన జీవిత విధానానికి పనికిరావని అనగలడు. ఓపెన్ మైండ్ ఉన్న వ్యక్తికి బలం ఉంటుంది. ముస్లిం మైండ్ తెరవటం సాధ్యమనిపిస్తున్నది నాకు. ఎంతోమంది యువకుల బుర్రలు ఇస్లాం పేరుతో పాడుచేయటం ఆపవచ్చు. కొరాన్‌కు కొత్త భాష్యం చెప్పటం కంటే యువకులను భావవికాసం వైపు మరల్చటం సులభమైన, తిన్ననైన మార్గంగా తోస్తున్నది.

యూరోపియన్ భావ వికాసం 17వ శతాబ్దంలో ప్రారంభమయింది. 18వ శతాబ్దంలో విమర్శనాత్మక హేతుబద్ధతవల్ల మంచి రచనలు వెలువరించారు. వారు నమ్మకం మీద గాక నిజాల (ఫ్యాక్ట్స్) మీద, ఆచారాలమీద గాక కళ్ళముందు జరుగుతున్న దానిమీద ఆధారపడ్డారు. నీతి అనేది బయట శక్తులు నిర్ణయిస్తాయని గాకుండా, మానవులే నిర్ణయించుకున్నారు. రోమన్ కాథలిక్ చర్చికి వ్యతిరేకంగా అభిప్రాయాలు బయటికి వచ్చాయి. వారి చర్చితో ఏకీభవించని వారిని హింసించారు. వారి యిళ్ళ నుండి, కమ్యూనిటీల నుండి వారిని బహిష్కరించారు. చూపుతామని బెదిరించారు. కొందరిని చంపారు కూడా.

జిహాదీ కాలంలో ముస్లింలు కామన్‌గా పంచుకునే అభిప్రాయాలను, వ్యతిరేకులను అర్థం చేసుకోవలసిన అవసరం ఉన్నది. ప్రవక్త కార్టూన్ పట్ల మిలియన్ల ముస్లింలు వ్యతిరేకత చూపారు. ఆడా, మగా తేడా లేకుండా, ఎక్కడ పుట్టారు. ఏ భాష మాట్లాడుతున్నారనే భేద భావం లేకుండా, ముస్లింలందరూ ప్రవక్త బోధనలను గుర్తు చేస్తారు. రాడికల్స్ జనాన్ని కూడగట్టటానికి వాడే మాటలు - 'అది కొరాన్‌లో ఉన్నది. ప్రవక్త అలా చెప్పాడు' అని.

చారిత్రక కొరాన్ స్వరూప స్వభావాన్ని కనుగొనే బృహత్తర ప్రయత్నం జరుగుతున్నది. కొరాన్ మన దాకా ఎలా వచ్చింది? ఎప్పుడు, ఎవరు దాన్ని రాశారు? అందలి కథలూ, పుక్కిటి పురాణాలూ, సూత్రాల పుట్టుక ఎప్పుడు జరిగింది? వాటి ఆధికారికతనెలా నిర్ణయిస్తారు? వీటికి అసలు సమాధానాల కోసం లౌకిక పండితులు, ముస్లింలు కాని స్కాలర్లు ప్రయత్నిస్తున్నారు. వారి ధ్యేయం ఇస్లాంను తూలనాడాలనిగాదు, ముస్లింలను వికాసవంతులు చేయాలనీ గాదు. ఒకప్పుడు ఓల్డ్, న్యూటెస్టమెంట్ల గురించి చారిత్రక సత్యాలను వెలికి తీసిన పంథానే వీరూ అవలంబిస్తున్నారు. కొందరు ప్రాణ భయంతో మారు పేర్లతో పని సాగిస్తున్నారు. వారు చేస్తున్న అధ్యయనం చాలా విలువైనది. ప్రవక్త చనిపోయిన తరువాత 2 వందల ఏళ్ళ కాలంలో కొరాన్ను రాయటం జరిగిందని నిరూపిస్తే ముస్లిం మైండ్స్ తెరుచుకోటానికి ఈ అధ్యయనం బాగా ఉపకరిస్తుంది. పవిత్ర గ్రంథపు తాళాలు తెరుచుకుంటాయి. అరబ్బులు తమ విజయాలను (కాంక్వెస్ట్) సబబని నిరూపించుకోటానికి పవిత్ర గ్రంథాన్ని అడ్డం

పెట్టుకున్నారని ముస్లింలు గనక చూడగలిగితే, వారిలో తెలుసుకోవాలనే తపన, సంస్కృతిలో మార్పు సాధ్యపడుతుంది.

ముస్లిం మైండ్స్ తెరుచుకుంటే, ప్రార్థనలు, తీర్థయాత్రలు (హజ్), ఉపవాస దీక్షలూ కొనసాగుతాయా? సాగుతుండొచ్చు. యాంటి - సిమిటిజం, ముసుగులు, గృహహింస కొనసాగవచ్చు. అలవాట్లూ, ఆచారాలు గట్టిగా పాతుకుపోయి ఉంటాయి. ముసుగులు, గడ్డాల వెనుక ప్రశ్నలు వేయగల మైండ్స్ ఉంటాయి. వ్యక్తిగతంగా, న్యాయబద్ధంగా ఇస్లాం నమ్మకాలను విమర్శ నాత్మకంగా చూడగల తరుణం వస్తోంది.

అవన్నీ జరగటం ఇబ్బందికరంగా, బాధాకరంగా కూడా తోచవచ్చు. మరణం తరువాత జీవితం లేదు, నరకం లేదు. శిక్షలు లేవు, నూనెల్లో కాల్చటాలు లేవు, పాపం లేదు అని ఒప్పుకున్న తరువాత నాకెంతో హాయి అనిపించింది. కాని కొందరికి ఈ ఒప్పందం శూన్యంగా తోచవచ్చు. హవేయా, మా కజిన్ తాహెరా నెదర్లాండ్స్‌లో పాపం, పుణ్యం, శిక్ష అనే భయాన్ని వీడారు. పరలోక జీవనం అనే భయం వారిని ఈ లోకంలోనే వెంటాడింది. కొత్త విషయాలకు అలవాటు పడటం సులభం కాదు. మానసిక వికాసం ముస్లిం మైండ్స్‌ని అంత తేలిగ్గా ఉత్సాహపరచదు. కాని వ్యక్తికి తన జీవితం మీద పట్టు కుదురుతుంది. ప్రతివాళ్ళం జీవితాన్ని మంచి మార్గంలో నడిపించుకునే ప్రయత్నం చేస్తాం. తప్పు నిర్ణయాలు తీసుకుంటే తిరిగి ఆలోచించి మార్చుకుంటాం. తప్పులు చేస్తే సరిదిద్దుకుంటాం. అంతేగాని అల్లా చిత్తం అని సమాధానపడం. ముస్లింలు నిజమైన వ్యక్తిత్వం సంపాదించుకుంటారు. వారి నమ్మకాలకూ, పనులకూ వారే బాధ్యులని, వారికి స్వేచ్ఛ ఉన్నదని తెలుసుకుంటారు.

ఆమినా, జేన్ అనే యిద్దరు టీనేజ్ అమ్మాయిలనూహించుకుందాం. ముంబయిమీద దాడి చేసి, పాకిస్తాన్ మతోన్మాదులు దాదాపు 200 మందిని చంపిన కొత్తలో వారిద్దరినీ (అమ్మాయిలు) కలుసుకుంటాం.

జేన్ : నీవు ముస్లింవి. ముంబయిలో తాజ్ హొటల్లో ప్రశాంతంగా కూర్చొని డిన్నర్ చేస్తున్నవారిని చంపిన వారి గురించి నీ అభిప్రాయమేమిటి?

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sanchari**

* * *